ఆంధ్రజ్యోతి
andhrajyothy.com సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.6 ; కనిష్ఠం 24.9



వచ్చే నెల 3న పాత పత్రికల వేలం

నిజామాబాద్ కల్చరల్, మే 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గల వివిధ పాతపత్రికల వేలంపాటను జూన్ 3న నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రంథాలయంలోని దిన, వార, పక్ష, మాస పాత పత్రికలను వేలంపాట ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. 2024 సంవత్సరం నుంచి మొదలు కొని 2025 మార్చి 31 వరకు గల పత్రికలను అమ్మడానికి నిర్ణయించినట్లు ప్రకటనలో తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, చిత్రంలో జిల్లా అధికారులు

సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలి

- ఇందూరు అక్షర లక్ష్మి యాప్ ఆవిష్కరణలో కలెక్టర్



హాజరైన స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్‌ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతీ సభ్యురాలు విద్యార్థతలను గుర్తిస్తూ నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలని బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సమగ్ర శిక్ష, వయోజన విద్యశాఖల సంయుక్తంగా ఇందూరు అక్షర లక్ష్మి పేరుతో రూపొందించిన యాప్‌ను కలెక్టర్ సోమవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌కు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా యాప్‌ను రూపొందించడంపై కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో సుమారు 3.40లక్షల మంది సభ్యులు కొనసాగుతున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. నిరక్షరాస్యులుగా గుర్తించబడిన వారికి అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 10వ తరగతిలోపు చదువుకున్న వారికి ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి పరీక్షలు రాయించడం, ఎస్సె స్సీ పూర్తయిన వారికి ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించడం జరుగుతుందన్నారు. 2026 మార్చిలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయాగౌడ్, ఏపీడీ రవీందర్, రసూల్‌బీ, అశోక్, రాజశ్రీ, గోవింద్ రావు, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వేయర్లు కీలక పాత్ర పోషించాలి

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం అమలులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్స్‌డ్ సర్వేయర్లు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఎంపిక చేసి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్స్ జారీ చేయనుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 300 మందికి 50 రోజుల పాటు భూముల సర్వేలో నిశ్నాతులు అనుభవజ్ఞులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. చట్టంలో పొందుపర్చిన 5, 7, 8 సెక్షన్ల ప్రకారం భూముల క్రయ విక్రయాల సక్సేషన్ వంటి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్‌లను రూపొందించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్‌లను సమర్పిస్తే వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్‌బుక్‌కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్‌బుక్‌లు కలిగిన రైతులు ఎవరైనా సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకొని లైసెన్స్‌డ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం ప్రతీ భూమి పార్సిల్‌కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్‌ను కేటాయించనుందని దీని కోసం కూడా లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. 50 రోజుల పని దినాల్లో కొనసాగే శిక్షణ కార్యక్రమంలో సర్వేయర్లు ఎప్పటికప్పుడు తమ సందేహాలను తీర్చుకుంటూ శిక్షణను పూర్తి చేసుకోవాలని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష నిర్వహిస్తుందని పరీక్షలో ఉత్తీర్ణులైన లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, సర్వేయర్ అండ్ లాండ్ రికార్డ్స్ ఏడీ అశోక్, ఇన్స్‌పెక్టర్ కిషన్, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



యథేచ్ఛగా మత్తు పదార్థాల రవాణా!

- జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండా ఆల్ప్రాజోలం విక్రయాలు
- నిషేధిత పదార్థాలను పట్టుకోవడంలో ఎక్సైజ్‌శాఖ విఫలం
- వ్యాపారుల గ్రూపు తగాదాలతోనే ఆల్ప్రాజోలం రవాణా లీకులు
- యాంటి నార్కోటిక్ బ్యూరోలో కేసులు ఫుల్.. ఎక్సైజ్‌శాఖలో నిల్



ఆల్ప్రాజోలం రవాణా కేసులో నిందితులను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు (ఫైల్)

సుభాష్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కల్తీకల్లు తయారీలో ఉపయోగించే నిషేధిత మత్తు పదార్థాలను కొందరు వ్యాపారులు యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత డైజోఫాం, ఆల్ప్రాజోలం అనే పదార్థాలను కొందరు డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో అక్రమ రవాణాకు పూనుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో ఎప్పుడు లేనంతగా డైజోఫాం, ఆల్ప్రాజోలంను అక్రమ రవాణా చేస్తూ దండిగా డబ్బులు సంపాదిస్తున్నారు. లక్షల్లో విలువ చేసే ఆల్ప్రాజోలంను చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో కిలోల చొప్పున అమ్మకాలు కొనసాగించిన వ్యాపారులు ప్రస్తుతం కొద్ది మొత్తంలో అమ్ముతూ ఇటు పోలీసులు, అటు ఎక్సైజ్ అధికారుల కళ్లు కప్పి అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు. రాష్ట్రం నుంచి మత్తు పదార్థాల ను, డ్రగ్స్‌ను తరిమేందుకు కొన్ని నెలల క్రితం ప్రభుత్వం తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరోను ఏర్పాటు చేసింది. దీంతో పోలీసులు కొన్ని రోజులుగా తనిఖీలు ముమ్మరం చేసి యాంటి నార్కోటిక్స్ డ్రగ్స్, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో ఆల్ప్రాజోలం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

యాంటి నార్కోటిక్స్ డ్రగ్స్ కేసులు ఫుల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు యాంటి నార్కోటిక్స్ బ్యూరో (న్యాబ్)ను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఉన్న పోలీసు అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి నిషేధిత మత్తు పదార్థాలను అరికట్టేలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా కల్తీ కల్లు తయారు చేసే ఆల్ప్రాజోలంపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇప్పటి వరకు జిల్లాలో నిజామాబాద్ రూరల్ పరిధిలో ఒక కేసు, బోధన్ పరిధిలో ఒక కేసు, నవీపేట్ పరిధిలో రెండు కేసులతోపాటు ఉమ్మడి జిల్లాలో సైతం పలు కేసులను నమోదు చేశారు. నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య సైతం యాంటి నార్కోటిక్స్ డ్రగ్స్ విభాగంలో పనిచేసి రావడంతో వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కొద్ది మొత్తంలో ఆల్ప్రాజోలం దొరికిన నిందితులను విచారించి వారికి ఎవరు సరఫరా చేసారనే కోణంలో లోతుగా దర్యాప్తు చేసి కేసులను నమోదు చేస్తున్నారు. ఆల్ప్రాజోలం తయారు చేస్తున్న కంపెనీలను సైతం మూసివేస్తున్నారు.

ఎక్సైజ్ శాఖలో కేసులు నిల్

ఉమ్మడి జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరాకు అడ్డుకట్ట వేయడంలో ఎక్సైజ్‌శాఖ విఫలమవుతోంది. ముఖ్యంగా కల్తీకల్లు తయారీలో ఉపయోగించే ఆల్ప్రాజోలం, డైజోఫాం జిల్లాలో యథేచ్ఛగా సరఫరా అవుతోంది. చాలా ఏళ్లుగా దీన్ని అరికట్టాలని ఎక్సైజ్ శాఖ చూస్తున్నా.. బడా వ్యాపారులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల జరిగిన బాన్సువాడ ఉదంతం తర్వాత అడపా దడపా కల్తీకల్లు తయారీపై ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నా.. కల్తీకల్లు నివారణ మాత్రం జరగడం లేదు. 2025 సంవత్స రంలో కేవలం ఒకటి రెండు కేసులతోనే సరిపెట్టుకున్నారు. అదికూడా కేవలం గ్రాముల్లో పట్టుకుని మమ అనిపించారు. ఎక్సైజ్ శాఖలో గంజాయి, ఆల్ప్రాజోలం, డైజోఫాం తదితర నిషేధిత మత్తు పదార్థాలను పట్టుకోవడానికి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ విభాగాలు ఉన్నాయి. వీటితోపాటు ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు కూడా పనిచేస్తున్నారు. కానీ ఆల్ప్రాజోలం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడం లేదు. ఒకరిమీద ఒకరికి పడకపోవడంతో వ్యాపారులే అధికారులకు సమాచారం ఇస్తూ పట్టిస్తున్నారు. కొన్ని రోజులుగా ఇదే తంతు కొనసాగుతోంది.

సాంకేతిక లోపంతో విఫలం

ఎక్సైజ్ శాఖ కేసులను నమోదు చేయడంలో సాంకేతిక లోపం ప్రధాన సమస్యగా మారింది. మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టాలంటే ప్రధానంగా సాంకేతికతను జోడించాలి. ఎక్సైజ్ శాఖకు మాత్రం సాంకేతికత జోడించే అవకాశం లేదు. కనీసం ఎక్కడి నుంచి సరఫరా అవుతుంది. ఎవరి ఫోన్ ద్వారా సమాచారం చేరవేస్తున్నారనే సాంకేతికతను తెలుసుకోవడం కూడా వారికి ఇబ్బందిగా మారింది. కేవలం నిందితులు ఇచ్చే సమాచారం ద్వారానే కేసులు నమోదు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు సైతం సాంకేతికత జోడిస్తే కేసుల ప్రక్రియలో మరింత ముందుకు వెళ్లవచ్చని అధికారులు చెబుతున్నారు.

యువతకు అవగాహన సదస్సులు

డ్రగ్స్‌ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాంటి నార్కోటిక్ బ్యూరో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కొన్ని రోజుల క్రితం అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రతి మండలంలో నాలుగు గ్రామాలను ఎంపిక చేసుకొని పోలీసులు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో యువతకు అవగాహన సదస్సులను నిర్వహించారు. గ్రామంలో ఎక్కడైనా గంజాయి తదితర మత్తు పదార్థాలు ఎవరికి కనిపించినా నేరుగా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇస్తున్నారు. దీంతో కేసుల నమోదు ప్రక్రియ సులువవుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను రవాణా చేస్తే 1908 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని పోలీసులు కోరుతున్నారు.

ఆల్ప్రాజోలం రవాణాపై పకడ్బందీ చర్యలు చేపట్టాం..

: మల్లారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఆల్ప్రాజోలం తదితర మత్తు పదార్థాలపై ఎక్సైజ్ శాఖ పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ప్రతిరోజూ మా శాఖకు సంబంధించిన ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు పనిచేస్తున్నాయి. కొంతకాలంగా ఆల్ప్రాజోలం అక్రమ రవాణా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఆల్ప్రాజోలం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడపొద్దు

- 60 ఏళ్లు నిండిన వారిని డ్రైవర్‌గా పెట్టుకోవద్దు
- డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించాలి
- ప్రమాదాలు జరగకుండా చూడాలి
- రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, ఇతర అధికారులు

మోపాల్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను రోడ్డుపై నడిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆర్‌టీవో కార్యాలయం ఆవరణలో విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. జూన్ 12 నుంచి విద్యాసంస్థలు పునః ప్రారంభం కానున్నాయని అంతలోపే స్కూల్ బస్సులను ఫిట్‌నెస్ చేయించుకోవాలని అన్నారు. స్కూల్ బస్సుల్లో పిల్లలను క్షేమంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. విద్యాసంస్థల యజమానులు కూడా డ్రైవర్లపై పర్యవేక్షణ ఉండాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన వారిని డ్రైవర్లకు కంటిచూపు, షుగర్, బీపీ వంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వారిని ఇతర పనులకు వాడుకోవడం మంచిదన్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యంతోనే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఆటోలో ఎక్కువ శాతంగా పిల్లలను ఎక్కించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు కూడా ఆలోచించి ఎక్కువ మంది ఉన్న ఆటోలో పిల్లలను ఎక్కించకుండా జాగ్రత్తపడాలని సూచించారు. 15 సంవత్సరాలు గడిచిన వాహనాలను రోడ్డుమీద నడపవద్దని వాటిని షెడ్డుకు పంపాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా డ్రైవర్ల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో విద్యాసంస్థల యజమానులు డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉప రవాణా శాఖ కమిషనర్ దుర్గాప్రమీల, నరేందర్‌గౌడ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్, శ్రీనివాస్, వివేకానందరెడ్డి, ఆర్మూర్, బోధన్ రవాణా శాఖల అధికారులు, విద్యాసంస్థల యజమానులు పాల్గొన్నారు.

నేడు న్యూ అంబేద్కర్ భవన్‌లో బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు

పాఠశాల బస్ డ్రైవర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో ఉదయం విద్యాసంస్థల బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలి పారు. పాఠశాల యజమానులు బస్ డ్రైవర్లను అవగాహన సదస్సుకు హాజరయ్యేలా చూడాలని ఆయన కోరారు.


ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్



కలెక్టర్‌కు మొలకెత్తిన ధాన్యాన్ని చూపిస్తున్న బీజేపీ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ అన్నారు. సోమవారం బీజేపీ నాయకులు, రైతులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 8లక్షల 60వేల క్వింటాళ్ల మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారని ఇంకా 3లక్షలకు పైచిలుకు క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం మొలకెత్తి రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొలకెత్తిన ధాన్యాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, పద్మారెడ్డి, హరీష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బొబ్బిలి వేణు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



కూలక ముందు ఉన్న భవనం (ఫైల్)

కుద్వాన్‌పూర్‌లో కూలిన ఏడంతస్తుల భవనం

- స్వాతంత్ర్యం రాకముందు నిర్మాణం
- అప్పట్లో భవన నిర్మాణానికి గ్రామంలో అనుమతి నిరాకరణ
- గవర్నమెంట్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా పర్మిషన్ తెచ్చుకున్న వైనం



కూలిన భవనం

నందిపేట, మే 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖుద్వాన్‌పూర్‌లో సోమవారం పురాతనమైన ఏడు అంతస్తుల భవనం నేల కూలింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న భవనం పూర్తిస్థాయిలో నేలమట్టమైంది. గ్రామానికి చెందిన ఉత్తూరు లచ్చయ్య అనే వ్యాపారి తన సొంత తెలివి(ప్లాన్)తో స్వాతంత్ర్యం రాక ముందు 1942లో ఈ భవనాన్ని నిర్మించారు. అప్పుడు మేస్త్రీ, కూలీలకు రోజుకు 15 అణా పైసలు ఇచ్చు కుంటూ పని చేయించారు. భవనాన్ని పూర్తిగా డంగు సున్నంతో నిర్మించారు. అప్పట్లో ఇంత పెద్ద భవనానికి గ్రామంలో అనుమతి రాకపోవడంతో హైదరాబాద్‌లోని గవర్నమెంట్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా పర్మిషన్ తీసుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అయితే సోమవారం భవనం కూలే సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.



ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహిస్తున్న వైద్య, పోలీసు, ఫైర్ అధికారులు

నగరంలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ

అగ్ని ప్రమాద భద్రత తనిఖీలు చేసిన ఫైర్, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల పట్ల ఆసుపత్రులలో భద్రత చర్యల అమలును పరిశీలించేందుకు పోలీసు, వైద్య, అగ్నిమాపక శాఖ సంయుక్త తనిఖీ బృందాలు సోమవారం నగరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉండి నగరంలోని ప్రూడెన్స్, తక్ష్ ఆసుపత్రి, మెడికవర్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. అగ్ని ప్రమాద నివారణ పరికరాల నిర్వాహణ, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, సిబ్బంది అవగా హనలో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి అగ్నిప్రమాద భద్రత నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా ఆసుపత్రుల యొక్క అనుమతి పత్రాలు, పార్కింగ్, స్టాఫ్ తదితర వివరాలను పరిశీలించారు. తనిఖీలలో నగర సీఐ శ్రీనివాస్‌రాజు, అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన పుసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్లు



మంత్రితో మాట్లాడుతున్న డైరెక్టర్లు

జక్రాన్‌పల్లి, మే 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో సోమవారం కేంద్రమంత్రి జితిన్‌రామ్ మంజిని మనోహరాబాద్ పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘం పరిశ్రమ డైరెక్టర్లు కలిశారు. అక్కడ పసుపు ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయడంతో జిల్లా నుంచి సైతం ఓ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ పరిశ్రమ డైరెక్టర్లను మంత్రి అభినందిం చారు. పసుపు ఉత్పత్తి పరిశ్రమను ప్రోత్సహించాలని మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా పసుపు పౌడర్ ప్యాకెట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ప్రకృతి పర్యావరణ సంస్థ ఛైర్మన్ ప్రొఫెసర్ మాధవరావు, సీఈవో జయశ్రీ, ఎంఎస్ఎంఈ అధికారి సూర్యప్రకాశ్‌గౌడ్, జేఎంకేపీఎం పసుపు రైతు ఉత్పత్తిదారులు సంఘ పరిశ్రమ డైరెక్టర్లు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి'



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 4 వేల పెన్షన్ అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12వేల రూపాయలు అందించాలని, తంబాకు కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఆయన వెంట రైతు సంఘం, కార్యకర్తలు తదితరులున్నారు.

పొతంగల్‌లో 30పడకల ఆసుపత్రి నిర్మించాలని వినతి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కోటగిరి,మే26(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలో 30పడకల ఆసుపత్రిని నిర్మించడంతో పాటు 24గంటల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ నాయకులు భజరంగ్ హన్మాండ్లు డిమాండ్ చేశారు.ఈ మేరకు పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం ఆరు పడకలు మాత్రమే ఉన్నాయన్నారు. పొతంగల్‌తో పాటు చుట్టు పక్కల 20గ్రామాలతో పాటు మహారాష్ట్ర గ్రామాలు సరిహద్దున ఉన్నాయన్నారు. వైద్యం కోసం అనునిత్యం ప్రజలు పొతంగల్ మండల కేంద్రానికి వస్తుంటారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తి స్థాయి వైద్య సేవలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు లేక బోధన్, నిజామాబాద్ ఆసుపత్రులకు తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 30పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడంతో 24గంటల వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగం సాయిలు, అశోక్, హన్మాండ్లు, దత్తు, కిరణ్, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

బోధన్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలుపరుస్తుందని బోధన్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, డబ్బు అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయబడతాయన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, బిల్లులు విడతల వారిగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నవీన్, ప్రమోద్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్: ఆలూర్ మండలం దేగాంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎంపీడీవో గంగాధర్, నిజాంసాగర్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి మార్కింగ్ ఇచ్చారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాంబాబు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రమోద్, భోజారెడ్డి, సాయన్న, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి:మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామంలో సోమవారం పలు ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని, విడతల ప్రకారం బిల్లులు మంజూరవుతాయని మాజీ సర్పంచ్ షేక్ గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్, ఆసియా బేగం, అనిత, పంచాయతీ కార్యదర్శి సునంద తదితరులున్నారు.

పెర్కిట్ పాఠశాలలో బడిబాట

ఆర్మూర్ రూరల్ , మే26(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని ప్రధాన ఉపాధ్యాయులు కనీసం 10 నుంచి 20 శాతం వరకు తమ పిల్లల సంఖ్య పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండలక్ష్మణ్ బాపూజీని జాతిపితగా ప్రకటించాలి

ఆర్మూర్ టౌన్, మే26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొండలక్ష్మన్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కొండలక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాపోలు జ్ఞానేశ్వర్ అన్నారు. సోమవారం పట్టణంలోని వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదీన బాపూజీ విగ్రహాల ముందు జాతీయ పతక ఆవిష్కరణ చేసి ర్యాలీలో నిర్వహించాలని వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించి 1969లో కేబినెట్ పదవికి రాజీనామ చేశారన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాటం చేసి రాష్ట్రసాధన కోసం సర్వస్వ త్యాగం చేసిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు రైల్వేబోర్డు డైరెక్టర్ బొడ్డు గంగాధర్, జిందం నరహరి, శేఖర్, రవికుమార్, నరేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

యాద్గార్‌పూర్‌లో జింకపై వీధి కుక్కల దాడి



ఫారెస్ట్ అధికారులకు జింకను అప్పగిస్తున్న దృశ్యం

కోటగిరి,మే26(ఆంధ్రజ్యోతి):కోటగిరి మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామంలో సోమవారం జింకపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. వివరాల్లోకి వెళితే వ్యవసాయ పొలంలో దారి తప్పి వచ్చిన జింకను వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. స్థానికులు గమనించి వీధి కుక్కలను తరిమివేశారు. గాయాలపాలైన జింకను గ్రామంలోకి తీసుకువచ్చి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వర్ని అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సురేష్ గ్రామానికి చేరుకుని గాయాలపాలైన జింకను కోటగిరి పశువైద్య శాలకు తరలించారు.పశువైద్య అధికారి సురేష్ జింకకు చికిత్స అందించినప్పటికీ మృతి చెందింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి రాజు, గ్రామస్థులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి

• బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

ముప్కాల్, మే26(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను తీర్చాలని బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. సోమవారం ముప్కాల్ మండల కేంద్రంలో ఉమ్మడి బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ అర్హులైన ప్రతీఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందే విధంగా సైనికుల్లా పనిచేయాలని ఆయన సూచించారు. త్వరలో కొత్త రేషన్ కార్డులను మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ఇప్పటికి కొన్ని రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు త్వరగా ముగించి రైతుల ఖాతాలో డబ్బులు జమయ్యే విధంగా చూడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియో జకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌యాదవ్, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి, కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, వేల్పూర్ మార్కెట్ డైరెక్టర్ చంద రవి, బద్దం సాగర్, చిన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

• ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

భీమ్‌గల్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ మే ధ్యే యంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు ప్రతీకార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సహస్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కార్పొరేషన్‌చైర్మన్ పార్టీజిల్లా అధ్యక్షుడుమానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతితో కలిసి పాల్గొన్న సునీల్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ నిరంతరం సైనికుడిలా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఇందుకు కార్యకర్తలు ఏకాభిప్రాయంతో గ్రామ, మండల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇళ్లు లేని నిరుపేదకు సొం తింటి కల నెరవేర్చేందుకు అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని అర్హత ఉన్న ఏ ఒక్కరిని వదలకుండా సొంతింటి కలను ప్రజాప్రభుత్వం నెరవేరుస్తుందని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అధ్య క్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం త్వరలోనే రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి తెలిపారు. ఈసమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, అనంత్‌రావు, కుంట రమేష్, మల్లెల లక్ష్మణ్, కన్నె సురేందర్, ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్: బాల్కొండ నియోజకవర్గంలో సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని పదవులను గెలుచుకోవాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మోర్తాడ్‌లోని ఫంక్షన్ హాల్‌లో కమ్మర్‌పల్లి,మోర్తాడ్, ఏర్గట్ల మండలాల కాంగ్రెస్‌పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తల్లిలాంటిదని పార్టీకోసం పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని అంతవరకు కార్యకర్తలు ఓపిక పట్టాలని అన్నారు. రానున్న సంస్థాగత ఎన్నికల కొరకు గ్రామాలలో కార్యకర్తలు, నాయకులు బలోపేతం చేయాలని అన్నారు. పార్టీలోకి కొత్తగ వచ్చిన వారిని కూడా పార్టీ గుర్తిస్తుందని వారిని పార్టీ కార్యవర్గంలో తీసుకుంటామని అన్నారు. ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ పార్టీ అధ్యక్షులను ఆయా గ్రామాల కార్యకర్తలు ఏకగ్రీవంగా ఒకరిని ఎన్నుకోవాలని, అలాకాకుంటే అధిష్ఠానమే ఎంపిక చేస్తుందని అన్నారు. పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తల వల్లనే నాయకులకు గౌరవమని కార్యకర్తలు లేకుంటే నాయకులు లేరని అన్నారు. కార్యకర్తలు నాయకులకే కాకుండా పార్టీకి పనిచేయాలని అన్నారు. నాయకుల మధ్య విబేదాలు పట్టించుకోవద్దని అన్నారు. సమావేశంలో మూడు మండలాల అధ్యక్షులు సుంకెట రవి, సోమదేవారెడ్డి, ముత్యాల రాములు, రొక్కం మురళి, శివనోల్ల శివకుమార్, నర్సయ్య పాల్గొన్నారు.

వేల్పూర్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉంటు కాంగ్రెస్‌పార్టీని మరింత పటిష్ఠం చేయాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ సూచించారు. సోమవారం వేల్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎస్టీ కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డిలు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజలమధ్య ఉంటు వారి సమస్యలను తీర్చాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలు ఎంతో ఆశిస్తున్నారని వారి ఆశలను నెరవేర్చవల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. కార్యకర్తలందరు ఏకాభిప్రాయంతో మండల, గ్రామ నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సకల జనుల మేలుకొరకు సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. అర్హత ఉన్న వారందరికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. త్వరలోనే రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తడిసిన వరిధాన్యం ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. త్వరలోనే సన్న వడ్లకు బోనస్ కూడా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, నియోజవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మండల గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తే అధిక దిగుబడి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారిని దేవిక

జక్రాన్‌పల్లి, మే26(ఆంధ్రజ్యోతి):రానున్న వర్షాకాలంలో పంటల సాగులో వ్యవసాయ శాస్త్ర వేత్తలు ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తే పంట అధికదిగుబడి వస్తుందని రుద్రూర్ ప్రాం తీయ వరిపరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏకృష్ణచైతన్య అన్నారు. సోమవారం మండలం లోని కలిగోటలో రైతుముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు అధికంగా వాడొద్దని మోతాదును బట్టి వాడాలని అన్నారు. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలన్నారు.ఆధారిత ఎరువులు యాజమన్యం చేపట్టాలన్నారు. బాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని పైపాటుగా వేయకూడదన్నారు. అనంతరం ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిం చారు. బోధన సహచారుడు ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల శాస్త్రవేత్త సతీష్ మాట్లాడుతూ పంటల సాగులో తక్కువ పెట్టుబడులు పెట్టి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. శాస్త్రవేత్తలు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించి పంట లాబాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కొలిప్యాక్ సొసైటీ అధ్యక్షుడు నార్ల శ్రీనివాస్, ఏవో దేవిక, జయశంకర్, వ్యవసాయ విశ్వవిద్యాలయ సలహ కమిటి సభ్యుడు కోటపాటి నర్సింహనాయుడు, ఏఈవోలు , రైతులు పాల్గొన్నారు.

సావెల్ సొసైటీలో మహజన సభ

మెండోర, మే26(ఆంధ్రజ్యోతి): మెండోర మండలం సావెల్ సొసైటీ మహజన సభ సోమవారం చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈసంద ర్భంగా పలు తీర్మాణాలను ఆమోదించారు.సొసైటీ పాత బకాయిలతో ఇప్పుడున్న పాలకవర్గానికి ఎలాం టి సంబంధం లేదని మహజన సభలో తీర్మాణిం చారు. పాత పాలకవర్గం చేసిన అప్పులను విచారణ జరిపి నోటీసులు ఇచ్చిబకాయిలు వసూలు చేయా లని అకాల వర్షాలకు తడిసిన వరిధాన్యం కొనుగోలు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారిఅబ్దుల్ బారిక్,మహేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



మహజన సభలో సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు

కమలాపూర్‌లో విషాదం

నవీపేట,మే26(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా బాసర గోదావరి నదిలో పుణ్య స్నానానికి వెళ్లిన మండలంలోని కమలాపూర్‌కు చెందిన బొల్లమల్ల రాజు(40) ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. ఆదివారం స్వగ్రామంలో తన కుమారుడు, కుమార్తెలకు నూతన వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించగా సోమవారం తమ సమీప బంధువులతో కలిసి బాసర గోదావరిలో పుణ్య స్నానానికి వెళ్లాడని గ్రామస్థులు పేర్కొన్నారు. కూలీ పని చేసుకుని జీవించే రాజు ప్రమాదవశాత్తు గోదావరి మునిగి మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. రాజు అంత్యక్రియలను మంగళవారం కమలాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి తీవ్రగాయాలు

నవీపేట,మే26(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ గోదావరి సమీపంలో ఆదివారం కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని ఏఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు. పొతంగల్ మండలం జల్లాపల్లి ఫారంకు చెందిన రాంసింగ్ ఠాగూర్ తన సోదరుడి కుమారుడు సుమిత్‌తో కలిసి బైక్‌పై బైంసా వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొందని, ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న రాంసింగ్ ఠాగూర్ కుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. బాధితుడిని 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఏఎస్ఐ వివరించారు. బాధితుడి సోదరుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బోధన్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి): బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ వర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రుక్మిణి అనే మహిళ వాంతులు, విరోచనాలతో పాటు ఊపిరితిత్తుల్లో నిమ్ము ఉండడంతో చికిత్స నిమిత్తం వచ్చిందన్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రి వైద్యులు సీపీఆర్ చేశారన్నారు. చికిత్సలోనే ఆమెకు గుండెపోటుతో రావడంతో మృతి చెందిందని తెలిపారు. రుక్మిణికి వైద్యం అందించడంలో వైద్యులు పూర్తిస్థాయిలో చికిత్స అందించినప్పటికీ గుండెపోటు రావడంతో మృతి చెందిందన్నారు. కుటుంబీకులు మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లారని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

జక్రాన్‌పల్లి, మే26(ఆంధ్రజ్యోతి):రానున్నది వర్షకాలం అయినందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో రమేష్ సూచించారు. సోమవారం జక్రాన్‌పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయ ఇతర వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైద్యాధికారి రవీందర్, డివిజన్ అధికారి సాయి, వైద్య సిబ్బంది ఉన్నారు.

పొతంగల్‌లో ఘనంగా 108పైలెట్ దినోత్సవం

కోటగిరి,మే26(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం 108పైలెట్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108సిబ్బందికి బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం బీజేపీ నాయకులు హన్మాండ్లు మాట్లాడుతూ 108సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గర్భిణీలు, క్షతగాత్రులకు ఆసుపత్రులకు తరలించడంలో చేస్తున్న కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో 108సిబ్బంది ముందున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పలువురికి రెండు రోజులు జైలు శిక్ష

ఆర్మూర్‌టౌన్, మే26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పట్టుబడ్డ పలువురికి సెకండ్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ సోమవారం రెండురోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డగఫర్, ప్రచుత్,రాజాగౌడ్, ప్రశాంత్,నితిన్, రవిగౌడ్, సాయిలు, శ్రీనివాస్,గౌతమ్, ప్రశాంత్‌లను కోర్టులో హాజరుపర్చగా రెండురోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.అంతకు ముందు డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వారికి ఎస్‌హెచ్‌వో కౌన్సిలింగ్ నిర్వహించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి జైలుశిక్ష

బాల్కొండ:బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి మద్యంతాగి వాహనాలు నడుపుతు పట్టు బడిన రాజు, సిద్దం, ప్రవీణ్‌లకు ఆర్మూర్ సెకంట్ క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

వైద్యఖర్చుల నిమిత్తం స్నేహితుల ఆర్థిక సహాయం

ఆర్మూర్ టౌన్, మే26(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన కే. నరేష్ కుటుంబ సభ్యులకు వైద్యఖర్చుల నిమిత్తం 10వ తరగతి స్నేహితులు సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల నరేష్ అనారోగ్య భారీన పడి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు తమవంతుగా డబ్బులను జమచేసి రూ.లక్ష 1వేయి 500 లు రూపాయలు నరేష్ తల్లికి అందజేశారు.

సజ్జ పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

ఆర్మూర్ రూరల్ , మే26(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో రైతులకు చెందిన సజ్జ పంటలను మండల వ్యవసాయాధికారి హరిక్రిష్ణ పరిశీలించారు. గత ఐదురోజులుగా కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని మొలకలు వచ్చినట్లు గుర్తించారు. సజ్జ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నిశీకాంత్, రైతులు రాజమల్లు, నరేష్, ఇజప్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం నిల్వల పరిశీలన

కమ్మర్‌పల్లి, మే26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బషీరాబాద్‌లోని కొనుగోలు కేంద్రం, కల్లాలలో ఉన్న తడిసిన వరిధాన్యాన్ని సోమవారం తహసీల్దార్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు కురుస్తున్న కారణంగా వరిధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరిధాన్యం తడవకుండా టార్పలిన్ లు కప్పిఉంచాలని లారీలు హమాలీల కొరత రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ శరత్, రైతులున్నారు.

ప్రవీణ్‌శర్మకు బాల సాహిత్య ఉపాధ్యాయ పురస్కారం



పురస్కారం అందుకున్న ప్రవీణ్ శర్మ

ఏర్గట్ల, మే 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జడ్పి హైస్కూల్‌లో తెలుగు పండితుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ శర్మ బాల సాహిత్య ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. బాల సాహిత్యంలో విశేషమైన కృషి చేస్తున్న బాల సాహితీవేత్తలకు అలాగే ఉపాధ్యాయులకు తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారు ఆదివారం రాత్రి ఈ పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా విద్యార్థులచే అనేక పుస్తకాలు, సాహిత్య రంగంలో విద్యార్థుల సృజనాత్మకతను, నైపుణ్యాన్ని బయటకు తీస్తూ జాతీయ స్థాయిలో విద్యార్థులు గుర్తింపు తెస్తున్నందు గాను ప్రవీణ్ శర్మను అభినందిస్తూ ప్రముఖుల చేతుల మీదుగా బాల సాహిత్య ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడాలి

• ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి



మొక్కను నాటుతున్న ఏసీపీ

ఆర్మూర్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి):ప్రతీఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆర్మూర్ పట్టణంలోని ఏసీపీ కార్యాలయ ఆవరణలో సామాజిక సేవకుడు పట్వారీ తులసి కుమార్ తో కలిసి పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతీ ఒక్కరి పాత్ర ఉంటుందని ప్రభుత్వ కార్యాలయాలు,కళాశాలలు, పాఠశా లల్లో, వివిధ కాలనీలలో మొక్కలు నాటి కాలుష్య నివారణకు జీవవైవిధ్యానికి తోడ్పడాలన్నారు. ప్రకృతిని కాపాడితే అది మనల్ని రక్షిస్తుం దని అన్నారు. ప్రతీ ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వృక్షో రక్షిత రక్షత ధర్నాన్ని పాటించాలని అన్నారు.ఈకార్యక్రమంలో శేఖర్, ఫారుక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రతీఒక్కరు సహకరించాలి



బస్టాండ్‌లో కళాజాతా దృశ్యం

బోధన్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని బోధన్ బస్టాండ్ ప్రాంగణంలో ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు నాటికలు, పాటల రూపంలో సామాజిక అంశాలపై సందేహాలు అందించారు. రోడ్డు భద్రతపై అవగాహన, రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ప్రజలకు వివరించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లవద్దన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఏదైనా అసౌకర్యానికి గురైనప్పుడు షీటీమ్ నెంబర్, 100డయల్‌కు ఫోన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

కోటగిరి,మే26(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లీ కాలనీలో సోమవారం నీలి గంగాలక్ష్మి అనే మహిళ మృతి చెందింది. ఆమె అంత్యక్రియల నిమిత్తం రవి యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, యోగేష్, అశోక్, సంతోష్, పోతయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత గల పురుగుల మందులను విక్రయించాలి

జుక్కల్, మే 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పురుగు మందుల దుకాణం యజమానులు నాణ్యత గల పురుగుమందులను రైతులకు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వరి అన్నారు సోమవారం రోజు పురుగు మందుల దుకాణం తనిఖీ చేసి అనంతరం ఆమె దుకాణం యజమానులతో మాట్లాడినారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సమయంలో రైతులు సోయ విత్తనాలు విత్తుకుంటారు. రైతులకు అవసరమవు ఎరువులు పురుగు మందులు విక్రయించి దుకాణం యజమానులు రైతులకు రసీదు ఇవ్వాలని ఆమె అన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయిస్తే వారి దుకాణాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. దుకాణంలో ఎరువుల నిల్వలు, విత్తనాలు స్టాక్ ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆమె అన్నారు.

రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు : తహసీల్దార్

నసురుల్లాబాద్, మే 26 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని నసరులాబాద్ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మండలంలోని అందరు రేషన్ కార్డుదారులకు మూడు నెలల సరుకులు అనగా జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించిన బియ్యము ఒకేసారి ఇవ్వబడతాయని అన్నారు. ప్రతి ఒక్క కార్డుదారుడు ఒకేసారి మూడు నెలల బియ్యం పూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రజా పంపిణీలో రేషన్ డీలర్లు అందుబాటులో ఉంటూ బియ్యాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

వేగం పెంచిన కొనుగోలు కేంద్రం నిర్వాహకులు

జుక్కల్, మే 26 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలం కండెవల్లూరు బస్వాపూర్ రహదారిపై తడిసిన వడ్ల కుప్పలు పగబట్టిన ప్రకృతి నత్త నడకన కొనుగోలు కేంద్రాలు అనే వార్త సోమవారం రోజు ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో కథనం ప్రచురించడంతో జుక్కల్ మండల వ్యవసాయ అధికారి కొనుగోలు కేంద్రాలు పరిశీలించి కొనుగోలు ప్రక్రియ వేగం పెంచారు. జుక్కల్ మండలంలో ఐకెపి సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సొసైటీ కొనుగోలు నిర్వాకులు వారి టార్గెట్ పూర్తి చేశారు. ఇప్పటి వరకు సుమారు 60 లారీలలో ధాన్యం బస్తాలను రైస్ మిల్‌కు తరలించామని ఆమె అన్నారు. ఇకముందు ధాన్యం కొనుగోలుపై నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని ఆమె అన్నారు.

ప్రజావాణికి అధికారులు రారు.. సమస్యలు పరిష్కరించరు

నసురుల్లాబాద్, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టే ప్రజావాణి కార్యక్రమం మండలంలోని ఆయా శాఖల అధికారులు హాజరు కాకపో వడంతో ప్రజావాణి కార్యక్రమంలో కాలి కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ప్రజావాణి కార్యక్రమనికి మండలంలోని ఆయా శాఖల అధికారులు డుమ్మా కొడుతున్నారు. సోమవారం మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి కేవలం ముగ్గురు అధికారులు మాత్రమేహాజరు కావడం గమనార్హం.ఇప్ప టికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ప్రజావాణి కార్యక్రమానికి మండలఅధికారులు హాజరై ప్రజాసమస్యలు పరిష్కరించాలని వాపోతు న్నారు.

ప్రాచీన క్రీడకు నేడు గుర్తింపు

● కర్రసాము ద్వారా ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం ● బాలభవన్‌లో ప్రతియేటా కర్రసాము శిక్షణ ● శిక్షణలో రాటుదేలుతున్న విద్యార్థులు


కర్రసాములో పోటీ పడుతున్న దృశ్యం

సుభాష్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఇదో ప్రాచీన క్రీడ.. ఇప్పుడు ప్రపంచాన్ని ఏలుతున్న మార్షల్ ఆర్ట్స్‌కు ఒక రకంగా తల్లిలాంటిది. ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యాన్ని అందించే ఆ విద్య దాదాపు కనుమరుగైపోయింది. ఇతిహాస, జానపద చిత్రాల్లో అప్పటి హీరోలకు పేరు తెచ్చిపెట్టిన ఆ విద్యకు ఇప్పుడిప్పుడే గుర్తింపు వస్తుంది. రాష్ట్ర స్థాయిని దాటి జాతీయస్థాయిలో ఉనికి చాటుకుంటుంది. అదే కర్రసాము.. చేతి మునివేళ్లతో పొడవాటి కర్రను అవలీలగా ఆడించే ఈ విద్య ఇప్పుడు చిన్నారుల్లో ఆసక్తి పెంచుతుంది. నిజామాబాద్ నగరంలోని బాలభవన్ కేంద్రంగా సాగుతున్న కర్రసాము శిక్షణపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

ఇదో ప్రాచీన క్రీడ

ప్రాచీన యుగం మొదలు రాజుల కాలం వరకు కర్రసాము ప్రధానమైన క్రీడ. ఇదో ఆత్మరక్షణ విద్య కూడా. పొడవాటి కర్రతో తమను తాము రక్షించుకోవడమే కాకుండా మరికొందరిని కూడా కాపాడే పోరాట పటిమ ఉంది ఈ విద్యలో కర్రద్వారా సాధన చేసే ఈ విద్య బల్లెం, తల్వార్, కత్తుల్లాంటి ఆయుధాలతో కూడా చేయవచ్చు. ఉత్తి చేతులతో సాధన చేసే విద్య కాలక్రమంలో కరాటే, కుంగ్ఫూగా రూపాంతరం చెందింది. ఇవన్నీ ప్రస్తుతం మార్షల్ ఆర్ట్స్‌గా ప్రపంచాన్ని ఏలుతున్నాయి. అయితే వీటన్నింటికి మూలాధారమైన కర్రసాము దాదాపు కనుమరుగై పోయింది. అప్పుడప్పుడు సినిమాల్లో తప్ప కర్రద్వారా ఫైట్ చేసే సన్నివేశాలు కనిపించడం లేదు. ఆధునిక యుగంలో కర్రను ఉపయోగించడమే మానేశారు. ఇదోరకమైన ఆత్మ రక్షణ విద్య ఉందన్న విషయం కూడా మరిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో గత కొన్ని సంవత్సరాలుగా కర్రసామును ప్రచారంలోకి తెస్తున్నారు. కొందరు ఔత్సాహికులు నిజామాబాద్ నగరంలోని బాల భవన్‌లో ఏటా వేసవి సెలవుల సమయంలో చిన్నారులకు కర్ర సాముపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ శిబిరంలో సుమారు వందల మంది విద్యార్థులు ప్రతి యేటా శిక్షణ పొందుతున్నారు. వీరిలో చాలామంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. కర్రసాము పోటీల్లో పలు పతకాలను సాధించారు.

తమిళనాడు నుంచి జిల్లాకు ..

ఈ కర్రసాముకు ఇప్పుడు గుర్తింపు రావడంలో తమిళుల పాత్ర కీలకంగా ఉంది. తమిళనాడులోని సిలంబం ప్రాంతానికి చెందిన వారు అసోసియేషన్‌గా ఏర్పాటు చేసి జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో పోటీలను ఏర్పాటు చేశారు. వారిచ్చే స్ఫూర్తితో తెలంగాణ జిల్లాల్లో శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. నిజామాబాద్ నగరంలో నటరాజ్‌తో పాటు శ్వేత కర్రసాము ప్రచా రంలోకి తెస్తున్నారు. అతిప్రాచీనమైన ఈ విద్యను నేటి తరానికి నేర్పాల్సిన అవరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మార్షల్ ఆర్ట్స్‌కు మూలధారమైన కర్రసాముపై ఇప్పుడిప్పుడే ఆసక్తి పెరుగుతుంది.

బాలభవన్ కేంద్రంగా కర్రసాము శిక్షణ

నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని బాలభవన్‌లో ప్రతి రోజు ఉదయం,సాయంత్రం వేళల్లో కర్రసాము శిక్షణ సాగుతుంది. పదేళ్లలోపు చిన్నారులు మొదలు యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు ఆత్మ స్థైర్యం పెంచేందుకు కర్రసాము ఉపయోగపడుతుందని విద్యార్థులు చెబుతున్నారు. తమను తాము రక్షించడంతో పాటు మరికొందరిని కాపాడేందుకు ఈ విద్య పని కొస్తుందని వారంటున్నారు. కేవలం వేసవి సెలవుల్లోనే కాకుండా మిగతా రోజుల్లో కూడా ఇలాంటి శిక్షణ శిబిరాలు నిర్వహించాలని విద్యార్థులు కోరుతున్నారు.


కర్రసాము చేస్తున్న విద్యార్థులు

ఆత్మరక్షణ కోసం శిక్షణ తీసుకుంటున్నా..



(నిహారిక, విద్యార్థిని)

సమాజంలో ప్రస్తుతం మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువవుతున్నాయి. తమను తాము రక్షించేందుకు మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరిగా నేర్చుకోవాలి. మార్షల్ ఆర్ట్స్‌కు తల్లయిన కర్రసామును గత కొన్నేళ్లుగా నేర్చుకుంటు న్నాను. తాను ఏ అపాయం వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనేందుకు ఎంతో ఉపయోగపడుతుంది.

కర్రసాము ద్వారా ఆత్మస్థైర్యంపెరుగుతుంది..



(ప్రవళిక, విద్యార్థిని)

గత కొన్ని సంవత్సరాలుగా కర్రసాములో శిక్షణ తీసుకుంటున్నాను. ఆత్మరక్షణతో పాటు కర్రసాము ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుంది. పది సంవత్సరాల నుంచి బాలికలు యుక్తవయస్సు దాకా కర్రసాము శిక్షణ తీసుకోవాలి. బాలభవన్‌లో కర్రసాము ప్రతిరోజు నేర్పించేలా నిర్వాహకులు కృషిచేయాలి.

మహిళలు తప్పనిసరిగా కర్రసాము నేర్చుకోవాలి ..



(శ్వేత, శిక్షకురాలు)

మహిళలు ప్రతి ఒక్కరు కర్రసామును నేర్చుకోవాలి. కర్రసాము నేర్చుకోవడం ద్వారా మానసికంగానే కాకుండా శారీరకంగా ధృడంగా తయారవుతాము. ప్రతియేటా బాలభవన్‌లో వందలమంది విద్యార్థులకు కర్రసాము నేర్పిస్తున్నాము. కర్రసాము నేర్చుకోవడం ద్వారా మహిళలు తమనుతాము రక్షించుకోగలుగుతారు. ప్రస్తుత సమాజంలో మహిళల పట్ల దాష్టీకాలు జరుగుతున్న నేపథ్యంలో ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు కర్రసాము నేర్చుకోవాలి.


సిద్దుల గుట్టపై పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

వైభవంగా పల్లకీ సేవ

పెర్కిట్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై సోమవారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. సిద్దుల గుట్టపై భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి శివాలయంలో సిద్దేశ్వరునికి పంచామృతాలు, బిల్వ పత్రాలతో అభిషేకం చేశారు. రామాలయం, దుర్గమాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మ తల్లి, ఏకశిల స్తంబం వద్దగల హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పల్లకి సేవలో నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో భజన మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేశారు. సిద్దుల గుట్టపై కాటేజీల నిర్మాణాలకోసం విరాళాలు ఇవ్వదల్చుకున్న వారు ఆలయ కమిటి సభ్యులను సంప్రదించాలని తెలిపారు. భక్తుల సహాయసహకాలతో నిర్వహిస్తున్న అన్నప్రసాదం కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు డి. సుమన్, వీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, బోండ్ల ఆనంద్, రవి, భట్టు శంకర్, ప్ర శాంత్‌గౌడ్, అజాని సతీష్, సిద్దుల గుట్ట సేవాసమితి పాల్గొన్నారు.

కమనీయంంగా బీరప్ప కల్యాణం

బోధన్‌రూరల్, మే 26(ఆంధ్రజ్యోతి): సాలూర మండలంలోని మందర్నా గ్రామంలో సోమవారం బీరప్ప, కామరతి కల్యాణ మహోత్సవాన్ని కుర్మ కులస్థులు కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రావుబ గంగాదర్, కుర్మ కులస్థులు పాల్గొన్నారు. కుర్మ కులస్థుల ఆరాధ్యదైవం అయిన బీరప్ప ఆలయంలో ఘనంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కుల ఆచారం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని, వర్షాలు సకాలంలో కురియాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం కుల పెద్దలు, గ్రామ పెద్దలు, బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి కోలా ఇంద్రకరణ్, యువ నాయకులు సంగ్రామ్ పటేల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


బీరప్ప కల్యాణ మహోత్సవం దృశ్యం

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

● వేల్పూర్ మండల వీధుల్లో కంపుకొడుతున్న మురికి కాలువలు ● రోడ్లపైనే చెత్తచెదారం● పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఆంధ్రజ్యోతి పరిశీలన


వేల్పూర్‌లో డ్రైనేజీపై ఉన్న కల్వర్టు పగిలి మురికి నీరు నిలిచిన దృశ్యం

డ్రైనేజీ నుంచి తీసిన మురికి చెత్తకుప్పలు




చెత్తచెదారంతో నిండిన డ్రైనేజీ


పచ్చల నడ్కుడలో ఎస్సీ కాలనీ రోడ్డులో ముళ్లపొదల వద్ద ఉన్న డ్రైనేజీ

వేల్పూర్, మే26(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీ పాలక వర్గం లేకపోవడంతో జీపీ అధికారులు పారిశుధ్యంపై శ్రద్ధ చూపడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీధుల్లో మురికి కాలువలు చెత్తాచెదారంతో నిం డిపోయి కంపుకొడుతున్నాయని వాటిని తొలగించి శుభ్రం చేయాలని జీపీ అధికారులకు పలుమార్లు విన్నవించిన తమకేమి పట్టనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ్‌భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్ వంటి కార్యక్రమాలు కేవలం వాల్‌పోస్టర్లు, బ్యానర్లతో ప్రచారానికి పరిమితం అయ్యాయి. వీధి రోడ్లకు వెళ్లేందుకు గాను గతంలో మురికి కాలువలపై నిర్మించిన చిన్న కల్వర్టు స్లాబ్‌లు పగిలిపోవడం వల్ల మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని కాలనీ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీలు ముళ్ల పొదల మధ్యనుంచి ఉండడం వల్ల పారిశుధ్య కార్మికులు వాటిని తొలగించడం లేదు. దీంతో మురికి కాలువలో వచ్చే చెత్తచెదారం ముళ్లపొదలకు తట్టుకుని మురికి నీరు వెళ్లకుండా అడ్డుగా ఉండడంతో మురికి బురదనీరు రోడ్లపై పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడపదడపగా డ్రైనేజీల నుంచి తీసిని చెత్తచెదారం బురద మట్టిని డ్రైనేజీ పక్కన రోడ్డుపై వేసి ఉంచడంతో సకాలంలో మట్టికుప్పలను తొలగించకపోవడంతో తిరిగి డ్రైనేజీల్లోకి చేరడం వల్ల డ్రైనేజీ నిండిపోయి మురికి నీరు రోడ్లపైకి వస్తుందని వాపోయారు. దీంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి రోగాల భారీన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీలపై గతంలో నిర్మించిన కల్వర్టులు డ్రైనేజీలకు ఉన్న షైడర్ రాళ్లు కూలిపోయి ఉన్న దృశ్యాలు పలు గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి.

చెత్తకుండీలు లేక రోడ్లపైనే చెత్తకుప్పలు ..

గ్రామాల్లోని వీధుల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇంటింటా చెత్త చెదారాన్ని రోడ్లపై పారవేస్తున్నారు. దీంతో గ్రామాలలో ప్రధాన రోడ్లతో పాటు వీదిరోడ్లకు ఇరువైపులా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఖరీఫ్ పంట కాదండోయ్.. పరిగె పంట!

పెద్ద కొడప్‌గల్, మే 26 (ఆంధ్రజ్యోతి): గత వారం రోజుల నుంచి నియోజక వర్గంలోని ఆయా మండలాలలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. కురుస్తున్న వర్షాలకు భూమిలో ఉన్న విత్తనాలు మొలకెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలో పాటు రహదారి పక్కన, పంట పొలాల్లో ఉన్న విత్తనాలు మొలకెత్తుతున్నాయి. రైతన్నలు రబీ సీజన్‌లో సాగు చేసిన మొక్క జొన్న, జొన్న, వరి పంటలు సాగు చేసి పంట చేతికి రాగానే కోతలు పూర్తి చేశారు. ఆ సమయంలో పంటకు సంబంధించిన విత్తనాలు కొంత మేర భూమిలోనే ఉండిపోయాయి. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ విత్తనాలన్నీ మొలకెత్తి కొత్తగా పంటలు సాగు చేసిన విధంగా కనబడుతున్నాయి. ఈ విధంగానే మండలంలోని ఓ గ్రామ శివారులో రైతు చేల్లో మొక్క జొన్న పంటకు సంబంధించిన పరిగె విత్తనాలతో పంట ఏపుగా పెరుగుతుంది. ఎవరైనా కొత్తవారు చూస్తే అప్పుడే మొక్క జొన్న పంట సాగు చేశారన్న సందేహం కలుగుతుంది. ఈ చిత్రాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మనిపించింది.


ఏపుగా పెరిగిన మొక్క జొన్న పంట

వానాకాలం సాగుకు రైతాంగం సమాయత్తం

● నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ఏడాది 1,35 వేల ఎకరాల సాగుకు ప్రణాళిక ● వర్షాకాలం సాగుకు సాగునీరు ఢోకా లేదు..
● బోరు బావుల వద్ద వరి నారును పోస్తున్నరైతాంగం ● ఇటీవల కురిసిన వర్షాలకు దుక్కిని సిద్ధం చేసిన రైతులు

నిజాంసాగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఉభయ జిల్లాల వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు కిందట ఉమ్మడి జిల్లాల రైతులు ముందస్తుగానే వానాకాలం సాగుకు సమాయత్తం అవుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి పుష్కలంగా యాసంగికి లక్ష 15 వేల ఎకరాలకు సాగునీరు అందించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 5.486 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఇటీవల అడపా దడపా వర్షాలు కురవడంతో నిజాంసాగర్ రైతాంగం ముందుస్తుగానే వరి నారుమల్లు పోస్తున్నారు. రైతులు వరి సాగు భూముల్లో దుక్కిని సిద్ధం చేసుకుంటున్నారు. ఏడాది వర్షాకాలం ముందస్తుగానే వారి నాట్లు వేయాలని ఆలోచనలో ఉన్నారు. ఏడాది నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిలువలు ఉండడంతో ఇక వర్షాకాలం సాగుకు ఢోకా లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏ వర్షాకాలం ప్రారంభం కాకముందే మే చివరి వారంలో అల్పపీడనం సంభవించి నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురియడంతో ఇక ముందస్తుగానే వర్షాకాలంలో వర్షాలు ధీమాలో ఉన్నారు. రైతులు ఇప్పటికే నాణ్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకొని వరి నారుమళ్లు పోసుకుంటున్నారు. రైతులు ఇప్పటికే రసాయనిక ఎరువులను విలువ చేసుకున్నారు. ప్రభుత్వం సింగిల్ విండోలకు ఇప్పటివరకు వరి విత్తనాలు, రసాయన ఎరువులు, ప్రైవేట్ ఏజెన్సీల వద్ద కొనుగోలు చేసుకున్నారు. ముందస్తు వరి నాటికి వేయాలని రైతులు ఆలోచనలకు ఇప్పుడే జార్ఖండ్, బీహార్ కూలీలు గ్రామాలలోని పెద్ద రైతులతో ములఆకత్ అవుతూ ఎకరాకు 4,500 చొప్పున చెల్లిస్తే వరి నాట్లు వేస్తామని రాజీ కుదిరించుకుంటున్నారు. ఏడాది వర్షాకాలంలో కూలీల కొరత ఉండదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు రైతులకు రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఏడాది నిజాంసాగర్‌లో నీటి నిల్వలు ఉండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.


బోరు బావుల వద్ద పెరుగుతున్న వరి నారు


ఆయకట్టు కింద దుక్కిని సిద్ధం చేసిన దృశ్యం


నిజాంసాగర్ ఆయకట్టు కింద వరి నారు కోసం పోసిన వరి నారుమడి


నిజాంసాగర్ ప్రాజెక్టు ఐదు టీఎంసీల నిల్వలు ఉన్న దృశ్యం

హిందూ సమాజం సంఘటితం కావాలి : అర్బన్ ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): హిందువులు ప్రతి ఒక్కరు ఐక్యతతో సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ భావితరాలకు వాటిని అలవాటు చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు ప్రశాంత జీవితాన్ని గడపడానికి దైవమార్గం ఒక్కటే సరైందని అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను హిందువులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఆలయాల పునః నిర్మాణానికి పాటుపడాలని కోరారు. దేవాలయాల అభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు వడ్డి మోహన్‌రెడ్డి, దత్తాద్రి, మాస్టర్ శంకర్, శ్రీనివాస్, రాంస్వరూప్ దాలియా, పాల్గొన్నారు.

ధర్పల్లిలో తిరంగా ర్యాలీ



ధర్పల్లిలో తిరంగ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

ధర్పల్లి, మే 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం పార్టీలకు అతీతంగా తిరంగ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సింధూర్ ఆపరేషన్‌లో చూపిన సైనికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు ఈ సందర్భంగా ప్రజలు అభినందనలు తెలిపారు. సైనికులు చూపిన తెగువను ప్రపంచ దేశాలు కీర్తించాయని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశ సైనిక కీర్తిని దశ దిశల వ్యాపించిన సైనికులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరంగ ర్యాలీని విజయవంతం చేశారు.

కుర్మ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలి

● నూడా చైర్మన్ కేశ వేణు

బోధన్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి): కుర్మ కులస్థులు రాజకీయం, ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని నూడా చైర్మన్ కేశ వేణు అన్నారు. సోమవారం మందర్నా గ్రామంలో కుర్మ కులస్థుల ఆరాధ్య దైవం బీరప్ప కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హజరయ్యారు. కుర్మ కులస్థుల ఆచార వ్యవహారంపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుర్మ కులస్థుల అభివృద్ధికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సహకార సంఘం అధ్యక్షులు మర్కంటి భూమన్న, బోధన్ మండల కుర్మ సంఘం అధ్యక్షులు మేడి రవి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో పర్యావరణంపై అవగాహన సదస్సు

సుభాష్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణం దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే స్టేషన్ హెల్త్ ఇన్స్‌పెక్టర్ ప్రేమ్‌సాగర్ హాజరై మాట్లాడారు. ప్రతీ ఒక్కరు రైల్వేస్టేషన్ పరిధిలో చెత్తా చెదారం లేకుండా చూడాలన్నారు. పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో క్లీనింగ్ డ్రైవ్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ సదాశివుడు,కమర్షియల్‌ఇన్‌స్పెక్టర్‌లక్ష్మణ్, రైల్వేపారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఇండోనేషియాలో సమావేశంలో డీసీసీబీ చైర్మన్

నిజామాబాద్‌అర్బన్, మే 26(ఆంధ్రజ్యోతి): ఇండోనేషియాలోని బాలీలో జరుగుతున్న ఆసియా పసిఫిక్ రూరల్ అగ్రికల్చర్ క్రెడిట్ అసోసియేషన్ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఆయనకు ఆహ్వానం అందడంతో రెండు రోజుల క్రితం వెళ్లిన ఆయన సోమవారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో సహకార బ్యాంకులకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు.

డిగ్రీ పరీక్షలలో ముగ్గురి డిబార్

డిచ్‌పల్లి,మే 26(ఆంధ్రజ్యోతి):టీయూ పరిధిలో డిగ్రీ రెగ్యులర్, బ్యాక్‌లగ్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొ. ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 32పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరిగాయని ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన 6వ సెమిస్టర్ రెగ్యూలర్ 5852 విద్యార్థులకు గాను 5457 హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన 1వ సెమిస్టర్ బ్యాక్‌లగ్ కు 3941 గాను 3566 హజరయ్యరని, 372 గైర్హాజరయ్యారని ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌చేస్తు డిబార్ అయ్యారు. కేర్, సీఎస్ఐ, నరేంద్ర డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాలలో ఒక్కొ విద్యార్థి డిబార్ అయ్యారని చంద్రశేఖర్ తెలిపారు.

సిరిసిల్లా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

సుభాష్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో ప్రభుత్వం తీరును ఎండగడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎదుర్కొనలేక క్యాంప్ కార్యాలయంపైదాడి చేయడం హేయమైన చర్య అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి దాడులకు పాల్పడుతుందని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నియంతన పాలన చేస్తుందని ధ్వజ మెత్తారు. ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి దాడులను ప్రజలు త్వరలోనే తిప్పికొడతారని అన్నారు. గతంలో క్యాంప్ కార్యాలయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటో పెట్టలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాంప్ కార్యాలయంలో రేవంత్‌రెడ్డి ఫోటో ఎందుకు పెట్టాలని అన్నారు. ప్రోటోకాల్‌ను అనుసరించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన ఛాంబర్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఫోటోలు పెట్టారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌పై విశేష ఆదరణ లభిస్తుందని దీన్ని ఓర్వలేక ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు తెరలేపిందని అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంపై దాడిని ఆయన ఖండిస్తూ ప్రభుత్వం మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజలనుంచి వ్యతిరేక రావడం ఖాయమని అన్నారు.

రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ కల్చరల్, మే 26 (ఆంధ్రజ్యోతి): ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని సోమవారం నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని టీయూసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి శ్రామిక భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 21, 22 తేదీల్లో జిల్లా కేంద్రంలోని టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, రాజేశ్వర్, జిల్లా సహ కార్యదర్శి మల్లేష్, నాయకులు సాయన్న, కిరణ్, విఠల్, రవి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 106 ఫిర్యాదులు



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

నిజామాబాద్‌అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతీవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈవారం 106 ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, డీపీవో శ్రీనివాస్, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌లు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని ఆయన అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● గురుకుల కళాశాలల మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలి

రాష్ట్ర వ్యాప్తంగా 12 బాల బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ 1985 నుంచి నేటి వరకు ఇంగ్లీష్ మీడియంలో దళితులకు విద్యను బోధిస్తూ గురుకులాలు పనిచేస్తున్నాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 12 కళాశాలలను మూసివేసి దళితులకు ఇంటర్ విద్యను దూరం చేయాలని చూస్తుందని కావున వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సృజన్, నగేష్, సంతోష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. జూన్-2న జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారిగా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీమ్, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, తదితర శకటాలను ప్రదర్శించాలన్నారు. అదే విధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశుసంక్షేమ, ఫిషరిస్, ఇరిగేషన్, తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్‌డీవో రాజేంద్రకుమార్, ఏసీపీలు రాజావెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నూతన పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఓ సీబీఎస్‌సీ పాఠశాలకు విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం పూర్తికాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ బైపాస్ రోడ్‌లోని నేషనల్ మార్ట్ వెనుక ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో ఓ సీబీఎస్‌సీ పాఠశాలకు విద్యాశాఖ నుంచి ఇంకా ఎలాంటి అనుమతి రాలేదని బిల్డింగ్ నిర్మాణంలో ఉండగా సీబీఎస్‌సీ పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల నుంచి లక్ష లాది ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంకా విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతి లేకపోయినా బ్రోచర్లు ప్రింట్ చేసి ఇప్పటికే 300 అడ్మిషన్లు చేశారని అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారని అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఓ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బిల్డింగ్‌ను సీజ్ చేయాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, కుశాల్, కార్తిక్, నవీన్, కృష్ణ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నాగన్‌పల్లిలో యువకుడిపై కత్తితో దాడి

● హత్యాయత్నం

బోధన్‌రూరల్,మే26(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామంలో నిఖిల్ అనే యువకుడిపై కత్తితో చేయడంతో బలమైన గాయాలయ్యాయని ప్రొబేషనరీ ఎస్ఐ ఎం.రమా తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 11గంటల సమయంలో నాగన్‌పల్లి గ్రామంలో గంజ్ రోడ్డుకు చెందిన నిమ్మగడ్డ నిఖిల్, అతని సమీప బంధువు అయిన నవచైతన్య ఇద్దరు కలిసి నాగన్‌పల్లి గ్రామం రావెళ్ల వంశీకృష్ణ ఇంట్లో మందు పార్టీ చేసుకుంటున్నారన్నారు. అక్కడ నిఖిల్‌కు వంశీ కృష్ణకు మధ్య మందు తాగే విషయంలో గొడవ జరుగగా కోపానికి గురైన వంశీకృష్ణ నిఖిల్‌ను ఒక చాకుతో కడుపులో పొడిచి హత్యాయత్నం చేశాడని పేర్కొన్నారు. నిఖిల్ యొక్క కడుపులో బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. నిఖిల్ యొక్క ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు. నిఖిల్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డ వంశీకృష్ణపై కేసు నమోదు చేశామన్నారు. పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియ గాలికి వదిలేసింది

● వానకు తడిసి ముద్దయిన ధాన్యం : మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి

సుభాష్‌నగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను గాలికి వదిలేసిందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన వర్షానికి తడిసి ముద్దయిన దృశ్యాలే కనిపిస్తున్నాయని అన్నారు. ఆరుగాలం శ్రమ నీటిపాలై అన్నదాతల ఆశలు ఆవిరి అవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్తంత కనికరం కూడా లేకుండాపోయిందని అన్నారు. అందెగత్తెల సేవలో మునిగి తేలుతున్న సర్కార్‌కు వ్యవసాయం అంటే డోంట్ కేర్ అన్నట్లుగా ఉందన్నారు. రబీ సీజన్ పోయి ఖరీఫ్ వచ్చిన ధాన్యం కొనే దిక్కు లేదని ఒక్క రైతుకు కూడా పంట బోనస్ ఇవ్వలేదని అన్నారు. నిజామాబాద్‌జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులకు కంటిమీద కునుకు లేదన్నారు. వడగండ్ల వానలు రైతులను నట్టేట్ట ముంచాయని అన్నారు. మామిడి ఎంటలు, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న పంట కళ్లముందే నీటిపాలు అవడంతో రైతు కంట కన్నీరు కారుతుందన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 70వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అన్నారు. పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు ధ్వంసం అయ్యాయని అన్నారు. పలుచోట్ల ఈదురు గాలులకు చెట్లు నేలకు ఒరిగాయని అన్నారు. మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, ఆర్మూర్, నందిపేట్ తదితర మండలాల్లో పెద్ద ఎత్తున వర్షం పడటంతో పూర్తిగా గింజ రాలిపోయి గడ్డి మాత్రమే మిగిలిపోయిందన్నారు. ఎక్కడ కొనుగోలు కేంద్రాలు కనిపించడం లేదని ధాన్యం తరలించడానికి లారీలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదన్నారు. ధాన్యంపై ముఖ్యమంత్రి ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదన్నారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత: తహసీల్దార్



మొక్కను నాటుతున్న తహసీల్దార్ శాంత

ధర్పల్లి, మే 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని ప్రతీ ఒక్కరు విరివిగి మొక్కలు నాటాలని తహసీల్దార్ శాంత సూచించారు. సోమ వారం మండల కేంద్రంలో తెలంగాణ విద్యార్థి విభాగం జాగృతి ఆధ్వర్యంలో తహసీ ల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతంలో మొక్కను నాటారు. ఈసందర్భంగా ఆమె మా ట్లాడుతూ అన్ని గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేశామని వర్షాకాలం మొదటి వారం లో పంపిణీకి నర్సరీలు సిద్ధంగా ఉన్నాయని ప్రతీఒక్కరు మొక్కలు నాటి పర్యా వరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా జాగృతి కన్వీనర్ రాము మండలంలోని వివిధవసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడా లని కోరారు.

సాయినగర్‌లో చైన్‌స్నాచింగ్

నిజామాబాద్‌అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల సాయి నగర్‌లో సోమవారం ఉదయం చైన్ స్నాచింగ్ జరిగింది. రోజులాగే సాయి నగర్‌కు చెందిన మాధవి భర్త రాధాకృష్ణతో కలిసి వాకింగ్‌కు వెళ్లగా విశ్వవికాస్ స్కూల్ వద్ద ఇద్దరు యువకులు నెంబర్ ప్లేట్ లేని వాహనంపై వచ్చి మాధవి మెడలోంచి పుస్తెలుతాడు తెంపుకొని వెళ్లినట్లు తెలుస్తుంది. పుస్తెల తాడు సగమే తెగగా మిగిలిన సగం ఆమె మెడలోనే ఉండిపోయింది. పుస్తెలతాడు యువకులు దొంగి లించడంతో ఆమె గట్టిగా కేకలు వేయ డంతో బైక్‌పై వచ్చిన యువకులు పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు 4వ టౌన్ పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే

డిచ్‌పల్లి,మే 26(ఆంధ్రజ్యోతి): రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వంత భవనం నిర్మాణానికి స్థలాన్ని నడిపల్లి శివారులో స్థానిక ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి పరిశీలించారు. డిగ్రీ కళాశాలలకు అన్ని రకాలుగా వసతులు ఉండేల స్థలాన్ని ఆయన అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో డిగ్రీ కళాశాల విద్యార్థులకు సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవో రాజేందర్ కుమార్, తహసీల్దార్ సతీశ్‌రెడ్డిలకు సూచించారు. 5ఎకరాలకు స్థలం ఉందని ఆర్డీవో ఎమ్మెల్యేకు వివరించారు. డిగ్రీ కళాశాల ప్రస్తుతం జూనియర్ కళాశాలలో కొనసాగుతుంది. ఎమ్మెల్యే వెంట ఆర్డీవో రాజేందర్ కుమార్, తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఆర్ఐ సంతోశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారచంద్ నాయక్, మాజీ ఎంపీపీ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు వాసుబాబు, శాంసన్, ధర్మగౌడ్, బలరాం , పాల్గొన్నారు.

సైనికులకు జేజేలు కొట్టాలి: ఆర్మూర్ ఎమ్మెల్యే



నందిపేటలో తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నందిపేట, మే26 (ఆంధ్రజ్యోతి):పాకిస్తాన్ ఉగ్రవాదుల అంతానికి మన దేశ సైనికులు చేసిన విరోచిత పోరాటానికి జేజేలు కొట్టాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేశ్‌రెడ్డి అన్నారు.సోమవారం నందిపేట మండల కేం ద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జామ మసీద్ నుంచి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, అంబేడ్కర్ చౌరస్తా మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి దేశ భద్రత విషయంలో రాకీయాలకు అతీతంగా ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. పీవోకే భారత దేశంలో అంతర్భాగమేనని, దాని పైనే చర్చ జరగాలని ఆయన అన్నారు, ఏదేశ మధ్యవర్తిత్వం అవసరం లేకుండా కాశ్మీర్ సమస్యను మనమే పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పెద్దోల్ల గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, శ్రీనివాస్, కన్వీనర్ పాలెపు రాజు, నందిపేట మండల అధ్యక్షులు పటేల్ల రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



నిఖిల్(ఫైల్)

డిచ్‌పల్లి,మే 26(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఖిల్లా డిచ్‌పల్లి కి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నిఖిల్ (24),నితిశ్‌లు మోటార్ సైకిల్‌పై హైదరాబాద్ వెళ్తుండగా సోమవారం ఉదయం మెదక్ జిల్లా రామాయంపేట్ 44వ జాతీయ రహదారిపై వారి బైకును లారీ ఢీకొట్టడంతో ప్రమా దంలో నిఖిల్ అక్కడిక్కడే మృతి చెందగా, నితిశ్ తీవ్రగాయాలు అయ్యాయి. వీరి ద్దరు హైదరాబాద్ లోని అరక బ్రాన్‌కామ్ సోల్యూషన్ అనే సాఫ్ట్ వేర్ కంపనీలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. నిఖిల్ మృతదేహం కు పోస్ట్ మార్టం నిర్వహించి కు టుంబ సభ్యులకు అందజేశారు. మృతుని తండ్రి లింబాద్రి పిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట పోలీ సులు తెలిపారు. నికిల్ మృతిచెందడం, నితిశ్ కు గాయాలు కావడంతో ఖిల్లా డిచ్‌పల్లిలో తీవ్ర విషాదం నెలకొంది.

అర్ధరాత్రి వరకు వ్యాపారాలు నిర్వహించిన వారికి జైలు శిక్ష

నిజామాబాద్ అర్బన్, మే 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో మధ్యరాత్రి వరకు వ్యాపారాలు నిర్వహించిన పలువురికి జైలు శిక్ష విధించారు. నగరంలోని వీక్లీమార్కెట్‌కు చెందిన రాజేందర్, బోధన్‌రోడ్‌లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న రాజు, ఫ్రూట్ మార్కెట్ మాలపల్లిలో పాన్ షాప్ నిర్వహిస్తున్న అర్బజ్‌లు మధ్యరాత్రి వ్యాపార కార్యక్రమాలు నిర్వహిం చగా వారిని సోమవారం స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పర్చగా వారికి ఒక్కరోజు జైలు శిక్ష విధించినట్లు ఒకటవ టౌన్ ఎస్ హెచ్‌వో రఘుపతి తెలిపారు. ఎవరైనా వ్యాపార సమయం దాటిన తర్వాత వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి జైలు శిక్ష, 31 మందికి జరిమానా

మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 36 మందిలో ఐదుగురికి జైలుశిక్ష, 31 మందికి జరిమానా విధించారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాల మేరకు సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహిం చిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 31 మందికి 59వేల జరిమానా, ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

చికెన్ ధరలు




రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.130	రూ.240	రూ. 260
వెన్‌కాబ్(కిలో)	: రూ.140	రూ.250	రూ. 270

బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.96,800	రూ.89,200	రూ.1025

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (10.05, 4.20, 10.35)
: సింగిల్ (1.35, 7.50)
స్క్రీన్-2 : లిలో అండ్ స్టిచ్ (3డి తెలుగు) (11.30, 2.00)
: ఏఎస్ (4.30, 10.20)
: ఒక బృందావనం (7.40)
స్క్రీన్-3 : భూల్ చౌక్ మాఫ్ (హిందీ) (11.35, 8.00, 10.40)
: ఫైనల్ డిస్టనేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (2.15)
: హిట్-3 (4.45)
స్క్రీన్-4 : వీరరాజు 1991 (11.00)
: వర్షం (రీరిలీజ్) (1.40)
: ఫైనల్ డిస్టనేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (5.00, 10.10)
: శుభం (7.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఏఎస్ (1.30, 7.35)
: మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (4.30, 10.30)
స్క్రీన్-2: ఒక బృందావనం (11.00)
: సింగిల్ (1.30, 5.00, 7.30, 10.30)
స్క్రీన్-3 : లిలో అండ్ స్టిచ్ (ఇంగ్లీష్ 3డి) (1.30, 7.30)
: ఒక బృందావనం (4.30, 10.20)

లలితామహాల్ : వర్షం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : సింగిల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఏఎస్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్